22 నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఓపెన్ పదో తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు వచ్చేనెల 22 నుంచి థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) డైరెక్టర్ పివి శ్రీహరి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పరీక్షలు అదేనెల 28 వరకు జరుగుతాయని వివరించారు. ప్రతిరోజూ రెండు విడతల్లో పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులకు అక్టోబర్ ఆరో తేదీ నుంచి 13 వరకు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహిస్తామని వివరించారు. ఇతర వివరాలకు http://telanganaopenschool.org వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

మహారాజశ్రీ గౌరవ అడిషనల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు :: నర్సరావుపేట
ఐ.పి. నెం.2/2024

బిట్వీన్ :
బాపనపల్లి రామలింగేశ్వరరావు .... పిటీషనర్
వర్సెస్
టు :
R31) మురారిశెట్టి శ్రీనివాసరావు, ప్రొ॥ యాపిల్ హెల్త్కేర్, డోర్ నెం.2-3-817, శ్రీగణేష్ నగర్ కాలనీ, నాగోల్, హైదరాబాదు-500 068, తెలంగాణ స్టేట్, (సెల్ నెం. 9849334068).
...... 10వ రెస్పాండెంటు

పైన తెలిపిన కేసును పిటీషనరు మీరు మరికొందరిపై దాఖలుచేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టుద్వారానూ, పోస్టల్ ద్వారానూ పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిలో శ్రీ కోర్టువారు ఈ ప్రకటన ద్వారా నోటీసు మీకు తెలియపరచవలసినదిగా ఆదేశించి, సదరు కేసును ది.23-09-2025కు వాయిదా వేసివున్నారు. కనుక పైన తెల్పిన తేదీన ఉదయం 10.00 గం.లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు కేసును మీ పరోక్షములో తీర్మానము చేయబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
చిలకలూరిపేట
తేది: 28-08-2025

ఇట్లు,
నక్కా రమేష్ బాబు, శ్రీమతి కోటేశ్వరమ్మ,
పిటీషనరు తరపు న్యాయవాదులు, చిలకలూరిపేట
సెల్ నెం. 9848850512, 9441276128

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో...
A.S 95/2024

Between;
షేక్ మహబూబ్ భీ వగైరాలు ...అప్పిలెంట్లు
V/S
ముజఫర్ మౌలానా సాహెబ్ (Died) వగైరాలు ... రెస్పాండెంట్లు

To,
R4) షేక్.ఆరిఫ్, ఆధార్ నెం.4771 7133 7775 S/o జానీ బాషా, R/D No;16-2-147/23, ఆనంద్ నగర్, మలక్ పేట, హైదరాబాద్.

పై నెంబరు అప్పీలు లోని 4 వ రెస్పాండెంట్ కు శ్రీ పైకోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనని కారణంగా ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం ది.11-09-2025 వ తేదీకి వాయిదా వేసినారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది.11-09-2025

ఇట్లు.
పి.హరినాథ బాబు,
బి.సలీం
అప్పిలెంట్ల తరపు న్యాయవాదులు,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో...
O S No; 235/2021

కన్నెధార విజయలక్ష్మి మరియు వగైరాలు ...వాదులు
మరియు
1) కన్నెధార శేషగిరిరావు మరియు వగైరాలు .....ప్రతివాదులు

To,
D2) నాగోతు అనిత శాంతకుమారి W/o. మద్దినేని లూర్దురాజు, ఫ్లాట్ నెం: G6, ప్లాట్ నెం: 45, శ్రీనివాస హోమ్స్, బందరి లే అవుట్స్, ఎన్ఆర్ఐ కాలేజ్ దగ్గర, నిజాంపేట, రంగారెడ్డి జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు దావా నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపర్ ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తం ది.12-09-2025 న ఉదయం 10:30 గం.ని లకు శ్రీ పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం
వాయిదా ది.12-09-2025

ఇట్లు.
శ్రీ ఏ.అజయ్ బాబు,
వాదుల తరపున న్యాయవాది,
వినుకొండ, పల్నాడు జిల్లా.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BENGALURU CITY (SCCH-4)
M.V.C. No.9046/2024

BETWEEN: Venkatesh M.V. ... PETITIONER
AND: ACKO General Insurance Ltd & another ... RESPONDENTS
NOTICE TO RESPONDENT No.2

Purushotham Teerdhala, Major, S/o T. Venkateshwara Rao, #1-70/51, Hitech City Road, Geetha Karmika Sangam, Hafeezpet, Miyapur, Hyderabad, Telangana State, (R.C. Owner of Car bearing Regn. No. TS-07-EJ-5006)

WHEREAS, the petitioner has filed the above claim petition against the respondents for claiming compensation of Rs.30,00,000/- for the personal injuries sustained by him in the road traffic accident, which occurred on 01/10/2022 at about 20:00 hours, near Chowdappa's land, B.H. Road, S.H. Road, Doddakurugodu Village, Gowribidanur Taluk, Chikkaballapura District, while the petitioner was going on the Two Wheeler bearing Regn, No. KA-40-EA-1892, due to rash and negligent driving of the Car bearing Regn. No. TS-07-EJ-5006 by its driver. Take Notice that you have to appear before this Hon'ble Court on **29/09/2025** at **11.00 A.M.** either in person or by Pleader duly instructed to answer all material questions in the petition. If you failed to appear on the date mentioned above, then the case will be heard and decided ex-parte.

Given under my hand and seal of the court on 28/08/2025.

By order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bangalore.

MALLIKARJUNA .K, Advocate
#06, 14th Cross, Cubbonpet,
Bengaluru-560002.

ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా స్పందించాలి

- నష్టపరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- శాశ్వత ప్రాతిపదికన హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం రేవంత్ ఏరియల్ సర్వే

వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలిస్తున్న సిఎం తదితరులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించాలని, సహాయక చర్యలు ముమ్మరం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం మెదక్ జిల్లాలోని హవేళీఘన్‌పూర్ మండలంలో జరిగిన వరద నష్టాన్ని ఆయన ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో హెలిప్యాడ్ ల్యాండ్ అయిన తర్వాత కలెక్టరేట్‌కు చేరుకున్న సిఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్, ఎస్‌పి ఇతర అధికారులు, ఎమ్మెల్యేలతో వరదలపై గంటపాటు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఆకస్మికంగా సంభవించేవే ప్రకృతి విపత్తులు అని, అటువంటి విపత్తులు సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన పంట నష్టం, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం అంచనాలకు అనుగుణంగా నష్టపరిహారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చీఫ్ సెక్రటరిని ఆదేశించారు. మెదక్ జిల్లాలో భారీగా వర్షాలు, వరదలు ముంచెత్తుతున్న కారణంగా వాగులు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయన్నారు. ప్రజలు తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా వరద నష్టాలను అంచనాలు వేస్తూ శాశ్వత ప్రాతిపదికన హై లెవల్ బ్రిడ్జిలు కట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసినప్పుడు పోటో క్యాప్చర్ వీడియో క్యాప్చర్ ద్వారా జిల్లాలో జరిగిన సమగ్ర వివరాలను భద్రపర్చాలన్నారు.

కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా సిఎం రేవంత్‌రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో రవాణా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు, తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం, మంచినీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. ప్రజల ప్రాణం, ఆస్తుల రక్షణ అత్యంత ప్రాధాన్యత అని, అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉండి ప్రతి కుటుంబానికీ అవసరమైన సాయం అందించాలని అన్నారు. ప్రభుత్వం, అధికారుల అప్రమత్తత వల్ల ప్రాణనష్టాన్ని నివారించగలిగామని, వరద ముంపులో చిక్కుకున్న చాలామందిని రక్షించామని తెలిపారు. అధికారులు సమర్థవంతంగా పనిచేశారని.. భారీ వర్షంతో కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో వరద ముంచెత్తినా ఆస్తి, ప్రాణ నష్టం రాకుండా నివారించగలిగినట్టు అభినందించారు.

పెద్దపల్లి జిలాల్లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును సిఎం గురువారం పరిశీలించారు. నిపుణులు, ఇంజినీర్ల సూచనలు, సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల ప్రాజెక్టు పునరుద్ధరణ, మరమ్మతు అవకాశాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం అన్నారు. గోదావరి నీటిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా జంక్షన్‌లాగా ఎల్లంపల్లి ప్రాజెక్టును ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, వరద ముగిసే సమయానికి ప్రాజెక్టు నీటినిల్వ పూర్తిస్థాయిలో ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు.

ప్రభుత్వ పథకాలపై సెంట్రల్ బ్యాంక్ అవగాహన క్యాంపెయిన్

ప్రజాశక్తి -హైదరాబాద్

ప్రభుత్వ రంగంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు నెలల ఆర్థిక సాధికాతర వేగవంతం కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజనల్ ఆఫీస్ అలియాబాద్‌లో ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి కీలక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వాటి ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్ కార్పొరేట్ జనరల్ మేనేజర్ ఎడి శ్రీనివాస్, హైదరాబాద్ జోనల్ హెడ్ దారాసింగ్ నాయక్, రీజినల్ హెడ్ దిలీప్ కుమార్ భరణ్‌వాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు స్వయం సహాయక బృందాలకు రూ. 5,36,22,000 విలువైన చెక్కును అందజేశారు.

ఫలించిన సిపిఎం పోరాటం

- ములుగు జిల్లాలో టోల్ గేట్ల సమస్యకు పరిష్కారం
- ఫాస్టాగ్ ఎత్తేయాలని డిఎఫ్‌ఒతో పార్టీ నాయకుల చర్చలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

డిఎఫ్ఒ అధికారులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా-ఏటూర్‌నాగారం రహదారి మధ్యలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ఫాస్టాగ్ పేరుతో ఫారెస్ట్ అధికారులు ఒక్కో వాహనదారుడి నుంచి ప్రతిరోజూ రూ.200 నుంచి రూ.300 వరకు వసూలు చేస్తున్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులపై అదనంగా రూ.పది చార్జీ వేస్తున్నారు. నిత్యం దాదాపు 1000కి పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా.. నెలకు రూ. కోటి వరకు ఫాస్టాగ్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో టోల్‌గేట్ ఎత్తేయాలని డిమాండ్ చేస్తూ నెల రోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు, రాస్తారోకోలు చేపట్టారు. జిల్లా అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఎట్టకేలకు గురువారం అధికారులు స్పందించారు. గోవింరదావుపేట మండలం పస్రా ఫారెస్ట్ కార్యాలయంలో టోల్‌గేట్ సమస్యపై అటవీ శాఖ అధికారులు, సిపిఎం నాయకుల మధ్య జరిగిన చర్చలు సఫలీకృతం అయ్యాయి. సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించడంతో శుక్రవారం తలపెట్టిన ధర్నాను వాయిదా వేశారు. టోల్‌గేట్ల సమస్యపై జరిగిన చర్చలు ఫలించాయని, ఇది తమ పోరాట ఫలితమని సిపిఎం నాయకులు తెలిపారు.

నాగార్జునసాగర్ సందర్శించిన 23 దేశాల ప్రతినిధులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నాగార్జునసాగర్ వద్ద 23 దేశాల ప్రతినిధులు

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను 23 దేశాలకు చెందిన 27 మంది ప్రతినిధులు సందర్శించారు. నేపాల్ శ్రీలంక, రష్యా, వియత్నాం, జింబాబ్వే, నైజీరియా, ఎతోపియా, సౌత్ సూడాన్, టాన్జేనియా, జమైకా, జోర్డాన్ మొదలైన 23 దేశాల ప్రతినిధులు ఈ నెల 15వ తేదీ నుంచి హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో "వివిధ రంగాల్లో నూతన ఆవిష్కరణలు- అభివృద్ధి" అనే అంశంపై శిక్షణ పొందుతున్నారు. ఈ నెల 30వ తేదీతో ఈ శిక్షణ ముగియనుంది. శిక్షణలో భాగంగా బుధవారం టీం కో ఆర్డినేటర్ డాక్టర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో సాగర్‌లో పురావస్తు మ్యూజియాన్ని, మాన్యుమెంట్స్‌ను సందర్శించారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌ను, బుద్ధవనాన్ని సందర్శించారు. మహా స్థూపంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. అనంతరం బుద్ధచరిత వనం, ధ్యానవనం, స్థూప వనాలను సందర్శించారు. వారి వెంట డిఆర్‌డిఎ పిడి శేఖర్ రెడ్డి, పెద్దవూర తహసీల్దార్ రఘు, సాగర్ సిఐ శ్రీను నాయక్, సాగర్ డ్యాం ఇఇ, నాగేశ్వరరావు, ఎఇ కృష్ణయ్య, బుద్ధవనం అధికారులు శాసన, రవిచంద్ర, రెవెన్యూ ప్రొటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్‌రెడ్డి, సాగర్, ఎస్ఐ ముత్తయ్య, ఎస్‌పిఎఫ్ ఎస్ఐ రఘు ఉన్నారు

న్యాయశాఖ కార్యదర్శిగా పాపిరెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

న్యాయశాఖ కార్యదర్శిగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్జి బి పాపిరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిఒ నెంబరు 547ను విడుదల చేశారు. పాపిరెడ్డి ఏడాదికాలంపాటు ఈ హోదాలో పనిచేస్తారు. సర్కారు డిప్యూటేషన్ పద్దతిలో ఈనియామకాన్ని చేసింది.

మహాగణపతికి గవర్నర్ తొలి పూజ

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఖైరతాబాద్ పద్మశాలి సంఘం
- జోరు వానలోనూ గణపతి దర్శనానికి బారులు తీరిన జనం
- లైన్‌లో ఓ మహిళకు ప్రసవం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న ఖైరతాబాద్ మహాగణపతికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తొలి పూజ నిర్వహించారు. ఇక ప్రతి ఏడాదిలాగే ఖైరతాబాద్ పద్మశాలి సంఘం రూపొందించిన పట్టు వస్త్రాలను సభ్యులు మహాగణపతికి సమర్పించారు. చేనేత కళాకారులు రూపొందించిన 75 అడుగుల జంధ్యం, గరిక మాల, చేనేత కండువాలను వేశారు. ముందుగా విజయ గణపతి ఆలయం, సచివాలయం శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సంఘం సభ్యులు ద్వారక హోటల్ చౌరస్తా నుంచి గుర్రపు బంకిలో ర్యాలీగా వస్త్రాలను గణపతి విగ్రహం వద్దకు తీసుకొచ్చారు. వేద మంత్రోచ్చరణలు, ఒగ్గుడోలు కళాకారుల నృత్యాలు, సంప్రదాయ సంగీత వాయిద్యాల మధ్య పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ప్రధాన పూజా కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు.

ఏకదంతునికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పూజలు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఏకదంతుడ్ని పూజించినట్టు చెప్పారు. ఐక్యమత్యంతో గణపతి నవరాత్రులను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. గవర్నర్ రాక సందర్భంగా పోలీసులు గణపతి విగ్రహానికి నలువైపులా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓవైపు జోరున వాన కురుస్తున్నా జనం దర్శనానికి బారులు తీరారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహాగణపతి దర్శనానికి మూడు వైపుల నుంచి జనాన్ని అనుమతిస్తుండగా.. బారికేడ్లను ఏర్పాటు చేశారు. 500 మందికిపైగా పోలీసులు భద్రతా విధుల్లో కొనసాగుతున్నారు. వీరికి తోడు నిర్వాహకులు నియమించిన సిబ్బంది కూడా పర్యవేక్షిస్తున్నారు. గణపతి విగ్రహానికి నలువైపులా సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు.

లైన్‌లో మహిళకు ప్రసవం

ఖైరతాబాద్ మహాగణపతికి బుధవారం తొలిపూజ జరుగుతున్న సమయంలోనే ఒక విశేష ఘటన జరిగింది. గణపతిని దర్శించుకునేందుకు లైన్‌లో నిల్చున్న రాజస్థాన్‌కు చెందిన గర్భిణి రేష్మకి పురిటినొప్పులు వచ్చాయి. వెంటనే అక్కడే ఆమెకు పలువురు ప్రసవం చేశారు. అనంతరం పోలీసులు ఆమెను సమీపంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. తల్లి, శిశువు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.

యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

- దక్షిణ డిస్కం పరిధిలో నేలకూలిన 1,357 స్తంభాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మరమ్మతులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

రాష్ట్రంలో భారీ వర్షాల ప్రభావంతో పలు ప్రాంతాల్లో చెరువులు, కుంటలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వరద కారణంగా పలు సబ్ స్టేషన్లలో నీరు చేరడం, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం వల్ల పలు గ్రామాల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ స్తంభించింది. అయితే తమ సిబ్బంది జోరు వాన, భారీ వరదను లెక్కజేయకుండా నదులు ఈదుకుంటూ విద్యుత్ స్తంభాలు ఎక్కి మరీ యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేస్తున్నారని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు. సంస్థ చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లతో గురువారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితిని ఆయన సమీక్షించారు.

వర్షం ప్రభావంతో మెదక్ జిల్లాలో విద్యుత్ శాఖకు భారీ స్థాయిలో నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. మెదక్ జిల్లాలో వరద ప్రభావానికి కొన్నిచోట్ల సబ్ స్టేషన్లలో నీళ్ల చేరాయన్నారు. 33 కెవి ఫీడర్స్ 11, 11 కెవి ఫీడర్స్ 175, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 262, విద్యుత్ స్తంభాలు 971 దెబ్బతిన్నాయని, కొన్ని వందల కిలోమీటర్ల మేర విద్యుత్ లైన్ చెడిపోయిందని అధికారులు వివరించారు. మెదక్ జిల్లాతో పాటు నల్లగొండ, గద్వాల్, యాదాద్రి, సంగారెడ్డి, నారాయణపేట జిల్లాల పరిధిలో కూడా నష్టం జరిగిందన్నారు. మొత్తం మీద సంస్థ పరిధిలో వరద ప్రభావానికి 33 కెవి ఫీడర్స్ 39, 11 కెవి ఫీడర్స్ 296, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు 280, విద్యుత్ స్తంభాలు 1,357 దెబ్బతిన్నాయని, వరద ఇంకా కొనసాగుతుండటం వల్ల నష్టాలు మరింత పెరిగే అవకాశం ఉందని రూరల్ జోన్ చీఫ్ ఇంజినీర్ బాలస్వామి సిఎమ్‌డికి తెలిపారు.

భారీ వర్షాల వేళ, పండుగ పర్వదినాన కూడా మొత్తం విద్యుత్ అధికారులు, సిబ్బంది విధుల్లోనే ఉన్నారని తెలిపారు. భారీ వరద ప్రభావంతో మెదక్ జిల్లాల్లో 15 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోగా, సిబ్బంది అహర్నిశలూ కృషి చేసి బుధవారం రాత్రి వరకు 10 గ్రామాల్లో సరఫరా పునరుద్ధరించారని అధికారులు తెలిపారు. భారీ వర్షానికి తోడు రహదారులు కూడా పూర్తిగా దెబ్బతినడంతో మిగిలిన గ్రామాల్లో రాత్రికి సరఫరా పునరుద్ధరించలేకపోయామని, గురువారం తమ సిబ్బంది రాజిపేట్ గ్రామంలో ఉన్న నదిలోకి దిగి ఫీడర్ మరమ్మతు చేసి సరఫరా పునరుద్ధరణ చేశారని అన్నారు. విద్యుత్ సిబ్బంది, అధికారులు మొత్తం అప్రమత్తంగా ఉండి, యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేయడం వల్లే అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా అందించగలిగామని, సిబ్బంది పనులు చేసేటప్పుడు భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించేలా చూడాలని అధికారులను సిఎండి ఆదేశించారు.

ఫారం - ఎ
బహిరంగ ప్రకటన
[ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ క్రింద]
మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఋణదాతల సమాచారం కొరకు

	సంబంధిత వివరములు	
1.	కార్పొరేట్ డెటార్ పేరు	**మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్**
2.	కార్పొరేట్ డెటార్ నమోదు తేదీ	26-11-2019
3.	కార్పొరేట్ డెటార్ క్రింద ఇన్‌కార్పొరేషన్/నమోదిత అథారిటీ	రిజిష్ట్రర్లు ఆఫ్ కంపెనీస్ - విజయవాడ
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబరు/లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెంబరు	U52100AP2019PTC113509
5.	కార్పొరేట్ డెటార్ నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ (ఏదేని)కార్యాలయం చిరునామా :	**ప్రస్తుత రిజిష్టర్డు ఆఫీస్ అడ్రస్** : సర్వే నెం. 133/7 శ్రీ షిర్డీ సాయి వెటర్నరీ కాలనీ, హనుమంతవాక, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం. 166, విశాలాక్షినగర్, గవర్నమెంట్ డెరీ ఫామ్, విశాఖపట్నం, విశాఖపట్నం (అర్బన్), ఆంధ్రప్రదేశ్, ఇండియా-530040. **పాత రిజిష్టర్డు ఆఫీస్ అడ్రస్** : 9-30-4, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530003. **కార్పొరేట్ ఋణగ్రహీత యొక్క ఖాతాల పుస్తకాలు ఇక్కడ నిర్వహించబడతాయి** : 6-3-652/K/16/4, నాల్గవ అంతస్తు, కౌటిల్య కాంప్లెక్స్, సోమాజిగూడ, హైదరాబాద్, నాంపల్లి, తెలంగాణ, ఇండియా-500082
6.	కార్పొరేట్ డెటార్ కు సంబంధించి దివాల ఉత్తర్వు ప్రారంభ తేదీ	**25-08-2025 (తేది.25-08-2025 నాటి ఆర్డర్ కాపీని 26-08-2025న తయారుచేసి మరియు స్వీకరించారు)**
7.	దివాలా తీర్మానం ప్రాసెస్‌కు సుమారుగా ముగింపు తేది.	**21-02-2026**
8.	మధ్యంతర దివాలా పరిష్కార నిపుణునిగా వ్యవహరిస్తున్న దివాలా నిపుణుల యొక్క పేరు మరియు నమోదిత నెంబరు.	**CA ఇమ్మానేని చైతన్యకిరణ్** IBBI Reg No: IBBI/IPA-002/IP-N01257/2023-24/14280
9.	బోర్డుతో నమోదైన ప్రకారం మధ్యంతర దివాలా పరిష్కార నిపుణుల యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్ ఐడి	#40-26-22, మొహిద్దిన్ స్ట్రీట్, చంద్రమౌళిపురం, BSNL టెలిఫోన్ ఎక్చేంజ్ ఎదురుగా, ఎమ్.జి.రోడ్, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010 **cimmaneni@outlook.com**
10.	మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులకు ఉత్తర ప్రత్యుత్తరముల కొరకు ఉపయోగించబడు చిరునామా మరియు ఇ-మెయిల్ ఐడి	#40-26-22, మొహిద్దిన్ స్ట్రీట్, చంద్రమౌళిపురం, BSNL టెలిఫోన్ ఎక్చేంజ్ ఎదురుగా, ఎమ్.జి.రోడ్, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010 **cirp.vrcommodities2025@gmail.com**
11.	క్లెయిమ్స్ దాఖలు కొరకు ఆఖరు తేది	**09-09-2025**
12.	మధ్యంతర దివాలా పరిష్కార నిపుణులచే నిర్ధారించబడిన సెక్షన్ 21లోని సబ్ సెక్షన్ (6ఎ) యొక్క నిబంధన (బి) ఋణదాతల యొక్క వర్గీకరణ	**ప్రస్తుతం తరగతులు ఏవీ గుర్తించబడలేదు**
13.	ఒక్కొక్క క్లాస్‌లో ఋణదాతల యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరిస్తున్న మధ్యంతర దివాలా నిపుణులుగా గుర్తించబడిన వారిపేర్లు (ఒక్కొక్క క్లాస్‌లో మూడు పేర్లు)	**ప్రస్తుతం తరగతులు ఏవీ గుర్తించబడలేదు**
14.	(ఎ) సంబంధిత ఫారములు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరములు లభ్యమగు ప్రదేశం	వెబ్ లింక్ : **https://ibbi.gov.in/en/home/downloads** **ప్రస్తుతం తరగతులు ఏవీ గుర్తించబడలేదు**

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా **మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభించుటకు **25-08-2025న (తేది.25-08-2025 నాటి ఆర్డర్ కాపీని 26-08-2025న తయారుచేసి మరియు స్వీకరించారు)** నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారు ఉత్తర్వులు జారీచేసినారు.
ఎంట్రీ నెం.10, పైన తెలిపిన చిరునామా వద్ద ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు తేది. **09-09-2025**న లేదా ఆలోగా రుజువులతో తమ క్లెయిమ్స్ దాఖలు చేయవలసినదిగా **మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్** క్రెడిటార్లను కోరబడుచున్నారు.
ఫైనాన్షియల్ క్రెడిటార్లు వారి క్లెయిములను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువులతో దాఖలు చేయవలెను. ఇతర క్రెడిటార్లు అందరూ స్వయంగా లేదా తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంలో రుజువులతో క్లెయిమ్‌లు దాఖలు చేసుకోవచ్చును.
ఎంట్రీ నెం.12లో నమోదైనట్లుగా ఒక తరగతికి చెందిన ఒక ఆర్థిక ఋణదాత వారి అధీకృత ప్రతినిధిని ఎంట్రీ నెం. 13లో నమోదైన ముగ్గురు దివాల నిపుణుల మధ్య వారి ఇష్టానుసారముగా తెలియజేస్తు ఫారం - CA (పేర్కొన్న తరగతిని) తరగతిలోని అధీకృత ప్రతినిధిగా వ్యవహరిస్తున్నట్లుగా తెలియజేయబడును.
ఋణదాతల తరగతి ప్రస్తుతం గుర్తించబడనందున ఈపేరా వర్తించదు.
తప్పుడు సమాచారం లేదా అసంబద్ధ సాక్ష్యములు దాఖలు చేసినచో జరిమానాలు విధించబడును.

సం/- CA ఇమ్మానేని చైతన్యకిరణ్
ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్
మెసర్స్ వి.ఆర్.కమోడిటీస్ ప్రైవేట్ లిమిటెడ్
IBBI Reg No: IBBI/IPA-002/IP-N01257/2023-2024/14280
AFA No: AA2/14280/02/300626/203886
ICSI IIP జారీచేసిన AFA చెల్లుబాటు 30-06-2026 వరకు

తేది. : 29-08-2025
ప్రదేశం : విజయవాడ

ZAGGLE PREPAID OCEAN SERVICES LIMITED
CIN - L65999TG2011PLC074795
Regd. Office: 15th Floor, Western Block, Vamsiram – Suvarna Durga Tech Park, Nanakramguda Village, Serilingampally Mandal, GHMC Serilingampally Circle, Ranga Reddy District, 500032, Telangana, India Tel.: 040 23119049
e-mail : accounts.hyd@zaggle.in | Web site : www.zaggle.in

జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్
14వ వార్షిక సర్వసభ్య సమావేశం, రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారంప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఏజిఎం నిర్వహణ నోటీసులో పేర్కొనట్లుగా వ్యాపార లావాదేవీలకు ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండా తేది.జనవరి 15,2021నాటి సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/CMD2/CIR/P/2021/11, తేది.మే13, 2022నాటి SEBI/HO/CFD/CMD2/CIR/P/2022/62 మరియు తేది.జనవరి 5, 2023 నాటి SEBI/HO/CFD/Pod-2/P/CIR/2023/4 మరియు తేది.అక్టోబర్ 6, 2023 నాటి సెబీ సర్క్యులర్ నెం. SEBI/HO/DDHS/P/CIR/2023/0164, తేది.అక్టోబర్ 3, 2024నాటి సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2024/133 (సెబీ సర్క్యులర్లు) (సమిష్టిగా సర్క్యులర్లుగా సూచిస్తారు)తో చదవగల సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) దీని తేది.మే 12, 2020 నాటి సర్క్యులర్ నెం. SEBI/HO/CFD/CMD1/CIR/P/2020/79 ద్వారా మరియు సర్క్యులర్ నెం.14/2020 తేది.ఏప్రిల్ 08,2020 మరియు సర్క్యులర్ నెం.17/2020, తేది.ఏప్రిల్ 13, 2020, 20/2020 తేది.జూన్ 15, 2020, 33/2020 తేది.సెప్టెంబర్ 28, 2020, 39/2020 తేది.డిసెంబర్ 31, 2020, 02/2021 తేది.జనవరి 13,2021, 10/2021 తేదీ.జూన్ 23, 2021, 20/2021 తేది.డిసెంబర్ 08, 2021, సర్క్యులర్ నెం.3/2022, తేది. మే 5, 2022, 11/2022 28, డిసెంబర్ 2022, సర్క్యులర్ నెం.09/2023 తేదీ.సెప్టెంబర్ 25, 2023 మరియు సర్క్యులర్ నెం:09/2024 తేదీ.సెప్టెంబర్ 19,2024 (ఇకపై సమిష్టిగా ఎంసిఏ సర్క్యులర్లుగా సూచిస్తారు)తో కలుపుతూ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ) దీని జనరల్ సర్క్యులర్ నెం.20/2020 తేది.5 మే, 2020జారీ చేసిన సర్క్యులర్లతో చదవగల కంపెనీల చట్టం, 2013 (చట్టం) మరియు దాని కింద రూపొందించిన నియమాలకు అనుగుణంగా జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ (ది కంపెనీ) యొక్క 14వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) **గురువారం, 18 సెప్టెంబర్, 2025న మ.3.30గం.లకు** ఐఎస్టీకి వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ విధానం (ఓఏవిఎం) ద్వారా నిర్వహించబడును.

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పైన పేర్కొన్న నోటీసు మరియు వార్షిక నివేదిక ఆగస్టు 27, 2025న ఎలక్ట్రానిక్ పద్ధతిలో సభ్యుల రిజిస్టర్‌లో లేదా బెనిఫిషియల్స్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు ఉన్న సభ్యులందరికీ, సంబంధిత సర్క్యులర్‌లకు అనుగుణంగా కంపెనీ/కెఫిన్‌టెక్, /డిపాజిటరీ పార్టిసిపెంట్(లు) / డిపాజిటరీలలో నమోదు చేయబడిన వారి రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ఐడిలకు పంపబడింది. పైన పేర్కొన్న పత్రాలు కంపెనీ వెబ్‌సైట్ https://ir.zaggle.in/annual-reports/లో కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్‌ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, కెఫిన్‌టెక్నాలజీస్ లిమిటెడ్ (కెఫిన్‌టెక్) https://evoting.kfintech.com వెబ్‌సైట్‌లో మరియు కంపెనీ ఈక్విటీ షేర్లు జాబితా చేయబడిన స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్‌లలో, అనగా బిఎస్‌ఇలిమిటెడ్ (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com)లో కూడా అందుబాటులో ఉన్నాయి.

ఇంకా, వెబ్‌లింక్, క్యూర్‌కోడ్‌తో సహా, వార్షిక నివేదిక మరియు 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఏజిఎంనోటీసు అందుబాటులో ఉన్న ఖచ్చితమైన మార్గాన్ని అందించే లేఖను కంపెనీ /కెఫిన్‌టెక్ /డిపాజిటరీ పార్టిసిపెంట్(లు) / డిపాజిటరీలలో ఇ-మెయిల్ అడ్రస్‌లు నమోదు చేసుకోని సభ్యులకు పంపబడుతోంది. సభ్యులు తమ రిమోట్ ఇ-ఓటింగ్ లాగిన్ క్రెడెన్షియల్స్‌ను ఉపయోగించి https://emeetings.kfintech.com వద్ద వీసి/ఓఏవిఎం ద్వారా ఏజిఎంకు హాజరు కాగలరు. కంపెనీ యొక్క 14వ ఏజిఎంలో చేరడానికి మరియు రిమోట్ ఇ-ఓటింగ్‌లో పాల్గొనే విధానం లేదా పేర్కొన్న ఏజిఎంలో ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటు వేసే విధానం ఏజిఎంను సమావేశపరిచే నోటీసులో అందించబడ్డాయి. వీసి/ఓఏవిఎం ద్వారా పాల్గొనే సభ్యులను కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 103 ప్రకారం కోరమ్‌ను లెక్కించడానికి పరిగణలోకి తీసుకోబడును.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108లోని నిబంధనలకు అనుగుణంగా, ఎప్పటికప్పుడు సవరించబడిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 లోని రూల్ 20, మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్), రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 44ను అనుసరించి, కెఫిన్‌టెక్ అందించిన రిమోట్ ఇ-ఓటింగ్ సేవల ద్వారా తమ సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటు వేసే సౌకర్యాన్ని అందించడం పట్ల కంపెనీ సంతోషిస్తోంది. కటాఫ్ తేదీ అనగా సెప్టెంబర్ 11, 2025 గురువారం నాటికి ఫిజికల్ లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో షేర్లను కలిగి ఉన్న కంపెనీ సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటు వేయవచ్చు.

తదుపరిగా, ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటు వేసే సదుపాయం ఏజిఎంలో కూడా అందుబాటులోకి వస్తుంది మరియు ఏజిఎంకి హాజరయ్యే సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా తమ ఓటు(ల)ను వేయని వారు ఏజిఎంలో ఓటు వేయగలరు.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ వివరాలతో సహా సమాచారం మరియు సూచనలు సభ్యులకు ఇ-మెయిల్ ద్వారా పంపబడ్డాయి. వీసి/ఓఏవిఎం ద్వారా ఏజిఎంకి హాజరు కావడానికి అదే లాగిన్ క్రెడెన్షియల్స్‌ను ఉపయోగించాలి. రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం యొక్క తేదీ మరియు సమయం క్రింది విధంగా ఉన్నాయి:

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేది & సమయం:	సోమవారం, 15 సెప్టెంబర్, 2025 ఉ.09.00గం.లు ఐఎస్టీ
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేది & సమయం:	బుధవారం, 17 సెప్టెంబర్, 2025 సా.05.00గం.లు ఐఎస్టీ
ఎలక్ట్రానిక్ పద్ధతిలో లేదా ఏజిఎంలో ఇ-ఓటింగ్ కోసం అర్హతను నిర్ణయించడానికి కటాఫ్ తేదీ	గురువారం, 11 సెప్టెంబర్, 2025

పైన పేర్కొన్న తేదీ మరియు సమయం దాటితే రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదు మరియు పైన పేర్కొన్న వ్యవధి ముగిసిన తర్వాత కెఫిన్‌టెక్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ వెంటనే నిలిపివేయబడుతుంది.

ఒక సభ్యుడు తన ఓటును రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వినియోగించుకున్న తర్వాత కూడా ఏజిఎంలో పాల్గొనవచ్చు, కానీ ఏజిఎంలో మళ్ళీ ఓటు వేయడానికి అనుమతించబడదు.

కటాఫ్ తేది అనగా సెప్టెంబర్ 11, 2025 నాటికి సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీలు నిర్వహించే బెనిఫిషియల్‌మ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు నమోదు చేయబడిన వ్యక్తి మాత్రమే ఏజిఎంలో రిమోట్ ఇ-ఓటింగ్ లేదా ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ద్వారా ఓటింగ్ సౌకర్యాన్ని పొందేందుకు అర్హులు.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదైనా ప్రశ్న ఉంటే, ఇ-ఓటింగ్ కోసం కెఫిన్‌టెక్ వెబ్‌సైట్ https://evoting.kfintech.com లోని డౌన్‌లోడ్ విభాగంలో డ్రాప్‌డౌన్ మెను ద్వారా అందుబాటులో ఉన్న 'హెల్ప్' మరియు ఎఫ్ఎక్యూస్ సెక్షన్/ ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ని చూడవచ్చు.

సభ్యులు ఏవైనా ప్రశ్నలు/అభ్యంతరాలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు క్రింది సంప్రదింపు వివరాలను గమనించవలసిందిగా అభ్యర్థించారు.

శ్రీ ఎన్ శ్యామ్ కుమార్
సీనియర్ మేనేజర్
కెఫిన్‌టెక్ టెక్నాలజీస్ లిమిటెడ్
యూనిట్: జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్
సెలీనియం టవర్-బి, ప్లాట్ నెం.31 & 32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్రామ్‌గూడ, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500 032, తెలంగాణ.
ఇ-మెయిల్: evoting@kfintech.com
టోల్ ఫ్రీ నెం.18003094001 (ఉ.9.00గం.లకు (ఐఎస్టీ) నుండి సా.6.00గం.ల వరకు అన్ని పనిరోజుల్లో)

డీమెటీరియలైజ్డ్ మోడ్, ఫిజికల్ మోడ్‌లో షేర్లు కలిగి ఉన్న సభ్యులు మరియు వారి ఇమెయిల్ చిరునామాలను నమోదు చేసుకోని సభ్యుల కోసం ఏజిఎం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్ చేసే విధానం ఏజిఎం నోటీసులో అందించబడింది మరియు కంపెనీ వెబ్‌సైట్: https://ir.zaggle.in/annual-reports/ వద్ద మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్స్ అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో వరుసగా www.bseindia.com మరియు www.nseindia.com, మరియు కెఫిన్‌టెక్ వెబ్‌సైట్: https://evoting.kfintech.com లో కూడా అందుబాటులో ఉంది.

For Zaggle Prepaid Ocean Services Limited
సం/- హరి ప్రియా,
కంపెనీ సెక్రటరీ అండ్ కంప్లియన్స్ ఆఫీసర్

తేది: 28-08-2025
ప్రదేశం: హైదరాబాద్

విద్యుత్ అమరుల స్ఫూర్తితో...

మోడీ విధానాలపై పోరాటం

- విద్యుత్ సంస్కరణలను రద్దు చేయాలి : పశ్యపద్మ
- వామపక్షాల ఆధ్వర్యాన బషీర్‌బాగ్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళి

అంబాని, అదానిలకు విద్యుత్ రంగం ధారాదత్తం : జాన్‌వెస్లీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా సమస్యల విధానాలపై విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో పోరాటం చేయాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ప్రతిఘటించాలని కోరారు. రాజ్యాంగాన్ని, లౌకికత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని చెప్పారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. విద్యుత్ అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా వారి స్థూపం వద్ద వామపక్ష, కమ్యూనిస్టు పార్టీల నేతలు గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో ఉన్న షహీద్‌చౌక్ వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. 'రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి జోహార్ జోహార్, ప్రపంచబ్యాంకు విధానాలు నశించాలి. విద్యుత్ అమరవీరులకు జోహార్ జోహార్, స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా పోరాడదాం, వర్ధిల్లాలి ప్రజాపోరాటాలు, ప్రయివేటీకరణ విధానాలు నశించాలి'అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. 2000, ఆగస్టు 28న విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంపై నాటి ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పోలీసులు జరిపిన కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి అసువులు బాసిన విషయం తెలిసిందే.

అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న జాన్‌వెస్లీ, పశ్యపద్మ తదితరులు

సామాన్యులు విద్యుత్ వాడుకోలేని పరిస్థితి : జాన్‌వెస్లీ

నాడు చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను తెచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. ప్రజలపై భారాలు మోపిందని విమర్శించారు. దానికి వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రతిపక్షాలు చేసిన ఉద్యమాలను అణచివేసిందన్నారు. కానీ చర్చలు జరిపి విద్యుత్ భారాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టలేదని చెప్పారు. లాఠీచార్జీ చేసిందని, కాల్పులు జరిపిందని, ముగ్గురిని పొట్టనపెట్టుకుందని విమర్శించారు. యుద్ధవాతావరణాన్ని సృష్టించిందని అన్నారు. ప్రజాఉద్యమంపై నిర్బంధాలు మోపినా వామపక్షాలు పోరాట స్ఫూర్తిని కొనసాగించాయని చెప్పారు. ఇది దేశవ్యాప్తంగా ప్రభావితం చేసిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రయివేటుపరం చేస్తుందని విమర్శించారు. అంబానీ, అదానీలకు విద్యుత్‌రంగాన్ని ధారాదత్తం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. సామాన్యులు విద్యుత్‌ను వాడుకోలేని పరిస్థితి ఉండబోదన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు. మతోన్మాదం పేరుతో ప్రజలను విభజిస్తుందని చెప్పారు. విద్యుత్ అమర వీరుల స్ఫూర్తితో మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

విద్యుత్‌రంగ ప్రయివేటీకరణ : పశ్యపద్మ

మోడీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రయివేటుపరం చేస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ విమర్శించారు. అందులో భాగంగానే గతేడాది విద్యుత్ సంస్కరణలకు పూనుకుందని చెప్పారు. దేశంలో ఎక్కడైనా విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. దానివల్ల అదానీ వంటి వారికే ప్రయోజనం కలుగుతుందన్నారు. విద్యుత్ భారాలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్కరణలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ అమరుల స్ఫూర్తితో పోరాటం చేయడమే వారికి నివాళి అన్నారు. సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.హన్మేష్ మాట్లాడుతూ ఆనాటి విద్యుత్ ఉద్యమం ఈనాటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆ పోరాటం ఫలితంగానే ప్రభుత్వాలు ఉచిత విద్యుత్‌ను అమలు చేస్తున్నాయని చెప్పారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.గోవర్ధన్ మాట్లాడుతూ నాటి ఉద్యమం ఫలితంగానే ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలను పెంచలేదన్నారు. అమెరికా విధానాలకు మోడీ మోకరిల్లారని విమర్శించారు. టారిఫ్‌లకు వ్యతిరేకంగా మాట్లాడడం లేదన్నారు.

ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమం దిక్సూచి అని అన్నారు. ఎస్‌యుసిఐ(సి) రాష్ట్ర కార్యదర్శి మురహరి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యమం వల్ల కరెంటు ఛార్జీలను పెంచాలంటేనే ప్రభుత్వాలు భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య, టి.జ్యోతి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, టి.సాగర్, ఎమ్‌డి అబ్బాస్, మల్లు లక్ష్మి, పాలడుగు భాస్కర్, బి రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె వెంకటేశ్, ఆర్ శ్రీరాంనాయక్, టి.స్కైలాబ్‌బాబు, పి.ఆశయ్య, లెల్లెల బాలకృష్ణ, ఉడుత రవీందర్, జె.బాబూరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి నర్సింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు విఎస్ బోస్, హైదరాబాద్ కార్యదర్శి స్టాలిన్, నాయకులు ఛాయాదేవి, సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు ఎస్ఎల్ పద్మ, ప్రదీప్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఝాన్సీ, అరుణ, ఎం.శ్రీనివాస్, ఎంసిపిఐ(యు) నాయకులు ఉపేందర్‌రెడ్డి, వనం సుధాకర్, ఎస్‌యుసిఐ(సి) నాయకులు తేజ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో సిఎంపి ప్యాడ్ హబ్ ఏర్పాటు

- జపనీస్ కంపెనీ టోహూ కోకి సెయిసాకుషోతో ప్రభుత్వం ఎంఒయు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జపాన్‌కు చెందిన ప్రముఖ సెమికండక్టర్ల సంస్థ టోహూ కోకి సెయిసాకుషో హైదరాబాద్‌లో కెమికల్, మెకానికల్ పాలిషింగ్ (సిఎంపి) ప్యాడ్ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందు కొచ్చిందని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. మొదటి దశలో రూ.8 కోట్లు పెట్టుబడి పెట్టనుందని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయంలో మంత్రి సమక్షంలో కంపెనీ ప్రతినిధులు తెలంగాణ టివర్క్స్‌తో అవగాహన ఒప్పందం కుదర్చుకున్నారు. దేశంలోనే అతి పెద్ద ఫొటో టైపింగ్ కేంద్రం టి-వర్క్స్‌ను జపనీస్ సంస్థ భాగస్వామిగా ఎంపిక చేసుకోవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, పరిశోధకులు, అంకుర సంస్థలకు ఈ ప్యాడ్ హబ్ ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. సిఎంపి సేవలు అవసరమైన పరిశ్రమలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. జపనీస్ పరిశ్రమలు, అంకుర సంస్థలు, పరిశోధకుల కోసం టీ వర్క్స్‌లో 'సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్సును' నెలకొల్పనున్నట్టు తెలిపారు. మొదటి దశలో చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను ఎంపిక చేసి శిక్షణ అందిస్తామని వెల్లడించారు. ఈ రంగంలో 300 మందికి పైగా సాంకేతిక నిపుణులను తయారు చేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టోహో కోకి సంస్థ గ్లోబల్ బిజినెస్ హెడ్ టకుయా నిషిమురా, టి వర్క్స్ సిఇఒ జోగిందర్ తనికెళ్ల తదితరులు పాల్గొన్నారు.

'దూరదర్శన్ తొలి తరం కళాకారులలో సుబ్బరాయ శర్మ ప్రముఖుడు'

ప్రజాశక్తి కల్చరల్

దూరదర్శన్ తొలి తరం కళాకారులలో సుబ్బరాయ శర్మ ప్రముఖులనీ దూరదర్శన్ విశ్రాంత డైరెక్టర్ జనరల్ డాక్టర్ పాలకుర్తి మధుసూదనరావు అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంతరావు కళా వేదికపై కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్, త్యాగరాయ గానసభ సంయుక్త నిర్వహణలో ప్రముఖ సినీ జర్నలిస్ట్ ఎస్ వి రామారావు 86 వ జన్మ దినోత్సవం సందర్భంగా ఆయన తల్లి తండ్రులు కామేశ్వరమ్మ చంద్రమౌళిస్వర రావు పేరిట ఏర్పరచిన ఈశ్వర స్మారక పురస్కారం ప్రముఖ నటుడు యు సుబ్బరాయ శర్మకు ప్రదానోత్సవం సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మధుసూదనరావు పురస్కారం బహుకరించి మాట్లాడారు. నటుడుగా దర్శకుడుగా నాటకాలలో తన ప్రతిభను చూపిన సుబ్బరాయ శర్మ సినీ రంగంలో రాణించారని వివరించారు. ఆయన రంగస్థల, టివి సినీ రంగంలో త్రిమూర్తి స్వరూపంగా ఎదిగారని చెప్పారు. ఎస్ వి రామారావు 86 ఏళ్ల వయసులోనూ పలు కార్యక్రమాల్లో సినీ పాటల నేపథ్యం అద్భుతంగా ఆసక్తి కలిగించే విధంగా చెప్పగల మేధావి అని అభినందించారు. ఆయన మంచి వక్త పౌరాణిక కథలపై అవగాహన ఉన్న వారని చెప్పారు. అధ్యక్షత వహించిన తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు మాట్లాడుతూ సుబ్బరాయ శర్మ నాటక రంగంకు ఎందరో యువతరాన్ని పరిచయం చేశారని ప్రశంసించారు. ఎస్‌వి రామారావు సినీ విజ్ఞాన విశారద బిరుదు సార్థకం చేసుకున్నారని చెప్పారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా స్థాపకుడు చిట్టెన్ రాజు మాట్లాడుతూ సుబ్బరాయ శర్మ నిర్వహణలో తాను రచించిన నాటకాలు రాబోయే నెల లో ప్రదర్శన నిర్వహించాలని ఆలోచన చేస్తున్నామని ప్రకటించారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి నాటక రచయిత తులసీ బాలకృష్ణ, రసరంజని నాటక సంస్థ ప్రతినిధి రామ కోటేశ్వర రావు తదితరులు తమ అభినందన తెలిపారు. కిన్నెర రఘురాం స్వాగతం పలికారు తొలుత ప్రముఖ గాయకుడు బాల కామేశ్వరరావు మధురంగా సినీ పాటలు గానం చేశారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

- ఉద్యోగుల జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ ఉద్యోగులందరికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ ఒకటిన జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆత్మగౌరవ సభ సన్నాహక సమావేశం గురువారం హైదరాబాద్‌లో జరిగింది. 37 ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో సభ విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ స్థానంలో సిపిఎస్ పెన్షన్ తీసుకువచ్చిన ప్రభుత్వం, తాజాగా యుపిఎస్ పెన్షన్ స్కీమ్‌ను అమలులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వం పరోక్షంగా సిపిఎస్ పెన్షన్ స్కీమ్‌లో లోపాలున్నాయని ఒప్పుకుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ పోరాడితే మళ్ళీ పాత పెన్షన్ విధానం అమల్లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆందోళనకు తెలంగాణ ఉద్యోగుల జెఎసి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. సిపిఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభకు వేల సంఖ్యలో ఉద్యోగులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు దర్శన్ గౌడ్, జెఎసి కో- చైర్మన్లు కె.రామకృష్ణ, ఎస్.రాములు, నాయకులు కె.హన్మంత్‌రావు, దేవేందర్, జి.కృపాకర్, కె.రాములు, బాణాల రాంరెడ్డి, డా.జి. నిర్మల, అశ్వథామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు 'ఎఐ'లో శిక్షణ

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

వర్కింగ్ జర్నలిస్టుల కోసం తెలంగాణ మీడియా అకాడమి బుధవారం "ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్" శిక్షణా వర్క్‌షాపును అకాడమి ఆడిటోరియంలో నిర్వహించనున్నట్టు అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. వర్క్‌షాపు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం గంట వరకు నాంపల్లి చాపెల్ రోడ్డులోని అకాడమి ఆడిటోరియంలో జరుగుతుందన్నారు. మూడు గంటలపాటు జరిగే ఈ వర్క్‌షాపులో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ప్రవేశిక, వినియోగించే టూళ్లు, పద్ధతులు, దీని ద్వారా రూపొందించే అంశాలలో బాధ్యతాయుత, నైతిక ప్రమాణాల లాంటి అంశాలు ఇందులో ఉంటాయని వివరించారు. వర్క్‌షాపులో పాల్గొనేందుకు ఆసక్తిగల జర్నలిస్టులు వారి పేరు, పని చేస్తున్న మీడియా సంస్థ, ప్రదేశం, మొబైల్ నెంబర్ వివరాలు తెలుపుతూ అకాడమి వాట్సాప్ నెంబర్ 7093600977కు తమ పేర్లను సెప్టెంబర్ 2వ తేదీలోగా నమోదు చేసుకోవాలని సూచించారు. ముందుగా నమోదు చేసుకున్న అర్హత గల 50 మంది వర్కింగ్ జర్నలిస్టులకు ఈ వర్క్‌షాపులో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై కెసిఆర్ స్పందించాలి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై మాజీ సిఎం కెసిఆర్ స్పందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై విచారణ చేపట్టిన కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను కూడా ఇచ్చిందన్నారు. అయినా దానిపై కెసిఆర్ స్పందించకపోవడంలో అంతర్యమేంటని ప్రశ్నించాచరు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ప్రజాప్రతినిధుల ముఖాముఖి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయన పలువురి నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు.

స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో మాజీమంత్రి హరీశ్‌రావు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని చెప్పారు. నిరంతరం ప్రజల కోసం పరితపిస్తున్న వ్యక్తి సిఎం రేవంత్‌రెడ్డి అని చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలను ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. బిసిలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కెసిఆర్ అసెంబ్లీకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడిగా ఇబ్రామ్ శేఖర్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా సీనియర్ నాయకులు ఇబ్రామ్ శేఖర్‌ను పార్టీ అధిష్టానం నియమించింది. బుధవారం లక్నోలో జరిగిన సమావేశంలో పార్టీ అధ్యక్షురాలు కుమారి మాయావతి అధికారిక ప్రకటన చేశారు. ఆయనతో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శులుగా బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్, బోడపట్ల ఈశ్వర్, మేతరి ప్రభు కుమార్, మంచాల శ్రీకాంత్, కార్యదర్శిగా శీలం అనితా రెడ్డి నియమితులయ్యారు. ఇబ్రామ్ శేఖర్ 2001లో ఇండిపెండెంట్‌గా పోటీచేసి బాలాపూర్ సర్పంచిగా సేవలందించారు. అనంతరం మరోసారి ఇండిపెండెంట్ కౌన్సిలర్, కార్పొరేటర్‌గా గెలుపొందారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా గతంలో సేవలందించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్, మాన్యశ్రీ కాన్షీరామ్, కుమారి మాయావతి భావజాలంతో పనిచేస్తున్న బిఎస్‌పి సిద్ధాంతాలకు, ఆశయాలకు ఆకర్షితుడై 2011లో బిఎస్‌పిలో చేరారు. పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శిగా గతంలో పనిచేసి పార్టీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో విశేషంగా కృషి చేశారు.

ఇన్‌ఫార్మర్ నెపంతో...

- ఉపాధ్యాయుడిని హతమార్చిన మావోయిస్టులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లా సిల్గర్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శిక్షదూత్ లక్ష్మణ్‌బార్సేను ఇన్‌ఫార్మర్ నెపంతో మావోయిస్టులు హత్య చేశారు. గతంలో కూడా మావోయిస్టులు శిక్షదూత్‌ను హెచ్చరించారని స్థానికులు చెబుతున్నారు.

బుధవారం రాత్రి 7:30 గంటల సమయంలో సుక్మా జిల్లా జాగర్గుండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిల్గర్ గ్రామంలో శిక్షదూత్ లక్ష్మణ్ బార్సే(30)ను మావోయిస్టులు పదునైన ఆయుధంతో హత్య చేశారు. అడ్డుకోబోయిన కుటుంబ సభ్యులను కర్రలతో కొట్టారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై జాగర్గుండ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నేతన్న భీమాకు రూ.7.5 కోట్ల మంజూరు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నేతన్న భద్రత పథకంలో బాగంగా రూ.7.5 కోట్ల నేతన్న భీమా నిధులను గురువారం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ జీవో నెంబర్ 152 జారీ చేశారు. 2025-26 ఏడాదికి గానూ మొదటి, రెండో త్రైమాసికం కోసం పరిపాలన అనుమతి మంజూరు చేసినట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరు చేసిన నిధులను సంబంధిత పథకానికి వినియోగించేలా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ కమిషనర్‌ను ఆదేశించారు.

రాష్ట్రంలో యుబిఎల్ రూ.90 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్ : రాష్ట్రంలో రూ.90 కోట్ల పెట్టుబడుల వ్యయాన్ని చేయనున్నామని యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యుబిఎల్) వెల్లడించింది. నిజాం బ్రూవరీలో క్యానింగ్ లైన్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి ఖర్చు చేయనున్నామని యుబిఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వివేక్ గుప్తా పేర్కొన్నారు. ఇది కింగ్‌ఫిషర్, హీనెకెన్ వంటి బ్రాండ్‌లను క్యాన్ ఫార్మాట్‌లో అందించడానికి ఉద్దేశించిందన్నారు.

టూరిజంలో కొత్త ధోరణులపై దృష్టి పెట్టాలి

- పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టూరిజం, అతిథ్య రంగంలో వస్తున్న కొత్త ధోరణులపై దృష్టి పెట్టాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్)లో జాతీయ క్రీడా వారోత్సవాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ విద్యార్థులు, పర్యాటకులను ఆకర్షించేలా నిథమ్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. కొత్త విద్యా కార్యక్రమాలు, స్వల్పకాలిక, నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెట్టడంతో పాటు విద్యాశిక్షణా పరిధిని విస్తరించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలని సూచించారు. తమ ప్రభుత్వం పర్యాటక, ఆతిథ్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. ప్రముఖ టూరిస్టు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని నిర్ణయించిందని తెలిపారు. చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యం కలిగిన ప్రాంతాలను అభివృద్ధి చేసి, వాటికి ప్రపంచ స్థాయిలో బ్రాండింగ్, ప్రచారం కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. పర్యాటక కేంద్రాలకు కనెక్టివిటీ పెంచడంతో పాటు వసతి సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆగస్టు 28 నుంచి 31 వరకు జరిగే పర్యాటక వారోత్సవాల్లో ఆరోగ్యం, శ్రేయస్సు, సంస్థాభివృద్ధి అంశాలపై వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయనీ, ప్రయివేట్ సంస్థలు పెట్టుబడులు విరివిగా పెట్టాలని ఈ సందర్భంగా మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిథమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటరమణ, శ్రీకారా హాస్పిటల్స్ వైద్యులు పిఎల్ఎన్. పటేల్ తదితరులు పాల్గొన్నారు.

విజయలక్ష్మి, వెంకట్‌రెడ్డి సేవలు మరువలేనివి

- విజయలక్ష్మి సంతాప సభలో ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న
- సిపిఎం నేతలు, నవతెలంగాణ, ప్రజాశక్తి సిబ్బంది నివాళులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సిపిఎం, యుటిఎఫ్ నాయకులు దేశం వెంకట్ రెడ్డి, ఆయన సతీమణి విజయలక్ష్మి పార్టీ కోసం, పేదల కోసం చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని టిఎస్ యుటిఎఫ్ భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి ఆంజనేయులు అధ్యక్షతన గురువారం విజయలక్ష్మి సంతాప సభ నిర్వహించారు.

సంస్మరణ సభలో మాట్లాడుతున్న గోరటి వెంకన్న

ఈ సందర్భంగా ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ.. డి వెంకట్‌రెడ్డి దంపతులు పేద ప్రజల అభ్యున్నతి కోసం చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. ఆయన వద్ద చదువుకోవడం వల్ల నాలాంటి ఎంతో మంది ఉన్నత హోదాల్లో ఉన్నారని, ఆయన సహకారం, ప్రోత్సాహంతో దళిత సామాజిక తరగతికి చెందిన దాదాపు 200 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారన్నారు. విద్యార్థులకు సైన్సు, మూఢనమ్మకాలు, రాజకీయ విద్య పట్ల అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఉన్నత వర్గంలో పుట్టినప్పటికీ ఆయన గెజిటెడ్ హెడ్మాస్టర్ ఉద్యోగానికి రాజీనామా చేసి సిపిఎంలో కొనసాగారని, అనేక గ్రామాల్లో భూసదస్సులు నిర్వహించారని తెలిపారు. సీలింగ్ భూములు, గైరానుభూములు భూమిలేని పేదలకు పంపిణీ చేయించారని, దానికి ఆయన సతీమణి విజయలక్ష్మి సహకారం చాలా గొప్పదని కొనియాడారు. ఆమె ఐద్వా ఉమ్మడి జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలుగా పనిచేస్తూ పార్టీకి సేవ చేశారన్నారు.

యుటిఎఫ్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం నాయకులు, సానుభూతిపరులు పెద్దఎత్తున పాల్గొని విజయలక్ష్మికి నివాళులర్పించారు. ఆమెకు నవతెలంగాణ సిజిఎం పి ప్రభాకర్, జిఎం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర మొఫిసియల్ ఇన్‌చార్జి జి వేణు మాధవరావు, సిబ్బంది సలీమ, లలిత, మల్లీశ్వరి, ప్రజాశక్తి స్టేట్ బ్యూరో రాజశేఖర్ తదితరులు నివాళులర్పించారు.

గొర్రెలపైకి దూసుకొచ్చిన వాహనం

70 జీవాలు మృత్యువాత

- వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలంలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రోడ్డుపై వెళ్తున్న గొర్రెల మందపైకి గుర్తు తెలియని వాహనం అతివేగంగా దూసుకెళ్లగడంతో 70 మూగ జీవులు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటన వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట్ మండలంలో గురువారం తెల్లవారుజామున జరిగింది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొంరాస్‌పేట్ మండలం నాందర్‌పూర్ గ్రామానికి చెందిన కాపరులు ఎల్లప్ప, మల్కప్ప గొర్రెల పెంపకంతో జీవనం సాగిస్తున్నారు. బుధవారం రాత్రి జాతీయ రహదారి-163 పక్కన గొర్రెల మందను పెట్టి, వారు అక్కడే కాపలాగా పడుకున్నారు. గురువారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో మందలోని కొన్ని గొర్రెలు రోడ్డుపైకి వెళ్లాయి. ఈ క్రమంలో గుర్తు తెలియని వాహనం గొర్రెలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 70 గొర్రెలు మృత్యువాతపడ్డాయి. కాపరులు నిద్ర లేచే సరికే రోడ్డుపై గొర్రెలు విగతా జీవులపై పడి ఉన్నాయి. వాటిని చూసి బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. గొర్రెలపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, ఇప్పుడు అవి మృత్యువాత పడటంతో తాము రోడ్డున పడ్డామని లబోదిబోమంటున్నారు. సుమారు రూ.పది లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు బాధితులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చనిపోయిన గొర్రెలను ట్రాక్టర్‌లో తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డుపై మృత్యువాత పడ్డ గొర్రెలు

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

యాదవ సంఘం నాయకులు మధుసూదన్‌యాదవ్

రోడ్డు ప్రమాదంలో 70 గొర్రెలు మృత్యువాత పడటం బాధాకరం. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని యాదవ సంఘం కొడంగల్ తాలూకా అధ్యక్షులు మధుసూదన్ యాదవ్ అన్నారు. బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. మల్కప్ప, ఎల్లప్ప గొర్రెల పెంపకంతో కుటుంబాలను పోషించుకుం టున్నారని, అప్పులు చేసి గొర్రెలు కొన్నారని తెలిపారు. గొర్రెలు చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయారన్నారు. వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

2న చర్చలకు రండి

- ఉద్యోగ జెఎసి నేతలకు సర్కారు ఆహ్వానం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది. వచ్చేనెల రెండో తేదీన చర్చలకు రావాలంటూ తెలంగాణ ఉద్యోగ జెఎసి నేతలను ప్రభుత్వం ఆహ్వానించింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నుంచి సమాచారం అందిందంటూ ఉద్యోగ జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, జిఎడి ముఖ్యకార్యదర్శి బిఎండి ఎక్కా, కార్యదర్శి రఘునందన్‌రావు, ప్రత్యేక కార్యదర్శులు లోకేశ్‌కుమార్, కృష్ణ భాస్కర్ తదితరులతో సమావేశమయ్యామని వివరించారు. ఉద్యోగులతో ప్రభుత్వానికి మధ్య గ్యాప్ ఎందుకుంది, వెంటనే సమస్యలను పరిష్కరించాలంటూ మంత్రివర్గ ఉపసంఘాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చేనెల రెండున చర్చలు జరపాలని మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్ణయించారు. అందులో భాగంగా ఉద్యోగ జెఎసి నేతలను చర్చలకు ఆహ్వానించారు. సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపుతున్న భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ జెసి ఉద్యమ కార్యాచరణను ప్రకటించిన విషయం తెలిసిందే. అక్టోబర్ 12న లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో చలో హైదరాబాద్ కార్యక్రమం, వచ్చేనెల ఎనిమిది నుంచి 18 వరకు జిల్లాస్థాయి చైతన్య సదస్సుల నిర్వహణ కోసం బస్సుయాత్రను చేపడుతోంది. వచ్చేనెల ఒకటో తేదీన పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహిస్తోంది.